పేదల పక్షపాతి జగనన్నను ఆశీర్వదించండి



22వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా



10వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు

ఎన్నికల ప్రచారంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : పేదల పక్షపాతి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ.అంజద్‌బాషా కోరారు. స్థానిక 21వ డివిజన్‌లోని ఎర్రముక్కపల్లెలో, సాయంత్రం 22వ డివిజన్ రాజారెడ్డి వీధిలో ఆదివారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ప్రవేశించిన ఉప ముఖ్యమంత్రికి వైఎస్సార్‌సీపీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి నాగేంద్ర ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే వైఎస్ జగన్‌కు ఓటేయాలన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి



అంజద్‌బాషాను సత్కరిస్తున్న సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి నాగేంద్ర, స్థానిక ప్రజలు

చేయని విధంగా సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి అత్యంత పారదర్శకంగా పేదల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమంతో పాటు సచివాలయాలు, ఆర్‌బీకే సెంటర్లు, నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి అభివృద్ధికి అంతే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఆరోగ్యశ్రీలో 3500 వ్యాధులను చేర్చి, ఆ పథకం వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కోట్ల రూపాయలు సాయం చేసిన పెద్ద మనసు వైఎస్ జగన్‌దని తెలిపారు. మనసున్న ముఖ్యమంత్రిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, 21, 22 డివిజన్ల ఇన్‌చార్జులు సుబ్బరాయుడు, రామచంద్రయ్య, పార్టీ నాయకులు లక్ష్మయ్య, గుంటి నాగేంద్ర, రామ్మోహన్‌రెడ్డి, అర్జున్, టీపీ వెంకట సుబ్బమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి : కడప మేయర్ కె. సురేష్ బాబు

ఎన్నో సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, కడప మేయర్ కె. సురేష్ బాబు కోరారు. స్థానిక 10వ డివిజన్‌లోని ముత్రాసుపల్లెలో ఆదివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు హామీలిచ్చి అమలు చేయరని, ఆయన మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. నవరత్న పథకాలు మళ్లీ కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున, ఎస్సీసెల్ అధ్యక్షుడు సీహెచ్ వినోద్, శివయాదవ్, తిలక్‌నగర్ సుబ్బారెడ్డి, మౌలానా, నాగరాజు, భరత్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

క్లుప్తంగా

24 నుంచి బాలోత్సవం

కడప కల్చరల్ : కడప నగరంలోని 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు వేసవి సెలవుల్లో బాలోత్సవం పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపీనాథ్ పేర్కొన్నారు. కడప అన్నమయ్య సర్కిల్‌లోని మున్సిపల్ మెయిన్ హైస్కూల్‌లో ఈ నెల 24వ తేదీ నుంచి చిత్రలేఖనం, అభ్యుదయ గీతాల రచనలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధి కరీముల్లా పాల్గొన్నారు.

శిల్పారామంలో నృత్య రవళి



శిల్పారామంలో చిన్నారుల నృత్యాలు

కడప కల్చరల్ : ఆదివారం ఆట విడుపు కార్యక్రమంలో భాగంగా స్థానిక అరవింద నగర్‌కు చెందిన స్మైల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చిన్నారులు నృత్యాలతో అలరించారు. కడప శిల్పారామంలో ఈ సందర్భంగా పలు ప్రాచుర్యం పొందిన సినీ గీతాలు, జానపద పాటలకు హుషారు గొలిపే నత్యాలు ప్రదర్శించారు. శిల్పారామం రాష్ట్ర పాలనాధికారి మునిరాజు కార్యక్రమాలను పర్యవేక్షించారు. సందర్శకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

అన్నదానంతో ఆత్మ సంతృప్తి



అన్నదానం చేస్తున్న కడప ఆవోపా మహిళా విభాగం ప్రతినిధులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడం ద్వారా ఆత్మ సంతృప్తి లభిస్తుందని కడప ఆవోపా మహిళా విభాగం కార్యదర్శి దశమందం వెంకట సుప్రియ, అధ్యక్షురాలు చప్పరపు నాగ పుష్పాంజలిలు కొనియాడారు. ఆవోపా మహిళా విభాగం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పేదలు, యాచకులకు అన్నదానం చేశారు. నగరంలోని వివిధ కూడళ్లలో ఉంటున్న అనాథలు, వృద్ధులకు సుమారు 100 భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఓరుగంటి వసంతకుమారి, కాంభోజి స్రవంతి, బండారు రెడ్డిలక్ష్మి, తంబి ప్రశాంతి, ఆకుల కల్పన తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

వీరపునాయునిపల్లె : మండలంలోని ఉరుటూరు, తలపనూరు గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఉరుటూరు కాలనీ అనంతరం తలపనూరు గ్రామంలో ప్రచారం ఉంటుందన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా ముద్దల పండుగ



పాతసంగటిపల్లెలో సిరిబండిని లాగుతున్న ఎద్దులు

పెండ్లిమర్రి : మండలంలోని పెండ్లిమర్రి, చిన్నదాసరిపల్లె, కోరవాండ్లపల్లె, చింతవాండ్లపల్లె, వెల్లటూరు, శవాస్కన్‌పల్లె తదితర గ్రామాల్లో ప్రజలు ముద్దల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామదేవతలు గంగమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మలకు భక్తులు పూజలు చేసి ఇళ్లల్లో చల్లముద్దలు ఏర్పాటు చేసుకుని విందు భోజనాలు చేశారు. పాతసంగటిపల్లె గ్రామంలో గాలిదేవర జాతర ఎద్దులచే సిరిబండి కట్టి వైభవంగా నిర్వహించారు.

'హంస' నగర కమిటీ ఎన్నిక

కడప ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ (హంస) రాష్ట్ర అధ్యక్షుడు అవరపాల్ ఆధ్వర్యంలో ఆదివారం కడప నగర కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కడప నగర కమిటీ అధ్యక్షుడుగా సుబ్బ నర్సయ్య, ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, రాఘవేంద్రరాజు, కాలేబు, షఫీబుల్లా, శ్రీనివాసులు, రాజీవ్‌రెడ్డిలు, కార్యదర్శిగా వీరేంద్రబాబు, కార్య నిర్వాహక కార్యదర్శిగా ఇంతియాజ్, సంయుక్త కార్యదర్శులుగా జగదీష్‌బాబు, కైసర్, శ్యామల, జయమహేశ్వరి, చాందాభాష, మహిళా కార్యదర్శిగా రమేజా, ట్రెజరర్గా షణ్ముగంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి నామినేషన్

కమలాపురం : కమలాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1గంట లోపు నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

హ్యాట్రిక్ సాధిస్తా..

కమలాపురం : నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో మూడవ సారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధిస్తానని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కమలాపురంలో ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సాధారణ ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానన్నారు. అలాగే సీఎం జగనన్న, తాము ఎక్కడికి ప్రచారానికి వెళ్లిన ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. గతంలో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ వస్తుందని, 175 సీట్లు కైవసం చేసుకుంటామన్నారు.

ఘనంగా గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

వీరపునాయునిపల్లె : మండలంలోని కీర్తిపల్లె గ్రామంలో నాలుగు రోజులుగా గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి. ఆదివారం గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట, నాగదేవత విగ్రహ ప్రతిష్టతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ పాలకమండలి సభ్యులు అర్చకులు ఘనంగా స్వాగం పలికారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన బండలాగుడు పోటీలలో వైఎస్సార్ జిల్లా చౌటపల్లెకు చెందిన మార్థల చంద్రోబుల్‌రెడ్డి ఎద్దులు మొదటి బహుమతిని సాధించాయి. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం రమేష్‌కు చెందిన ఎద్దులు రెండవ బహుమతి, నంద్యాల జిల్లా గుంపరమనుదిన్నె కుందురు రాంబూపాల్‌రెడ్డి ఎద్దులు మూడవ బహుమతి, నాలుగవ బహుమతి, ఐదవ బహుమతి అనంతపురం జిల్లా నారాయణపురం షేక్ మహబూబ్ బాషకు చెందిన ఎద్దులు సాధించాయి. మొదటి బహుమతి రూ.లక్ష, రెండవ బహుమతి రూ.80వేలు, మూడవ బహుమతి రూ.60వేలు, నాల్గవ బహుమతి రూ.40వేలు, ఐదవ బహుమతి రూ.30వేలు నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

అభయ ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట ఉత్సవాలు

పోరుమామిళ్ల: పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం తెలిపింది. ఈనెల 22 నుంచి 24 వరకు ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సోమవారం ఉదయం గణపతిపూజ, ఆచార్యాది ఋత్విక్‌వరణం, దీక్షా ధారణం, అఖండ దీపప్రజ్వలనం, సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురారోపణం, అగ్ని ప్రతిష్ట, నూతన విగ్రహ జలాధివాసం జరుగుతుందన్నారు. 23న మంగళవారం ఉదయం యంత్రాభిషేకం, విగ్రహానికి పంచామృతాభిషేకం, రుద్రస్వాహాకార హోమం జరుగుతుందని, సాయంత్రం మహాస్నపనం, ధాన్యాధివాసం, దీక్షాహోమం జరుగుతుందన్నారు. 24వ తేదీ బుధవారం యంత్రప్రతిష్ట, శాంతి పౌష్టిక హోమం, ప్రాణప్రతిష్ట, కుంభాభిషేకం తదితర పూజాకార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉదయం 10-30 గంటలకు శ్రీ స్వామి శివరామానంద సరస్వతిచే శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ట జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

గోటి తలంబ్రాల శోభాయాత్ర

బద్వేలు అర్బన్: ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో సోమవారం జరగనున్న సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన పలువురు సగర కులస్తులు తయారు చేసిన గోటి తలంబ్రాలను, పట్టువస్త్రాలను ఆదివారం శోభాయాత్రగా ఒంటిమిట్టకు తరలించారు. స్థానిక ఎగువ బ్రాహ్మణవీధిలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సిద్దవటం రోడ్డులోని రామాలయం మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. విశ్రాంత డీఎస్పీ కూరాకు చిన్నవెంకటయ్య, పోస్టుమాస్టర్



శోభాయాత్రగా ఒంటిమిట్టకు తరలిస్తున్న దృశ్యం

సుబ్బరాయుడు, సగర సంఘం నాయకులు పిల్లి బోయిన శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ సుబ్బరాయుడు, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

శేషవాహనంపై ఆదిచెన్నకేశవ స్వామి

బద్వేలు అర్బన్: మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత ఆదిచెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ వాకమళ్ల రంగారెడ్డి, వైస్‌చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, సభ్యులు వాకమళ్ల నారాయణరెడ్డి, వసుంధరమ్మ, సుశీలమ్మ, కృష్ణకుమారి, ఆలయ అర్చకులు రమేష్‌శర్మ, సత్యనారాయణశర్మ, పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల బాలికలు.. ఫలితాల్లో భేష్

రాష్ట్ర ప్రభుత్వం విద్యతోపాటు కళాశాలల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అన్ని వసతులు సమకూరడం, ఉత్తమ బోధన అందడంతో నేడు ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు సత్తా చాటారు. పలువురు విద్యావేత్తలతో భేష్ అనిపించుకుంటున్నారు.

- ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు
- ప్రైవేటు, కార్పొరేట్‌కు ధీటుగా ఫలితాల సాధన
- ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో అత్యధిక మార్కులు
- రాష్ట్ర స్థాయిలో 3, 4వ ర్యాంకులు



కడపలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల



రాష్ట్ర స్థాయి ర్యాంకర్ దుర్గాదేవిని అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

కడప ఎడ్యుకేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతోపాటు జిల్లాలోని కొన్ని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటి అత్యధిక మార్కులు సాధించారు.కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి 483 మంది విద్యార్థులకు గానూ 236 మంది ఉత్తీర్ణులయ్యారు. 48.86 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 412 మందికి గానూ 234 మంది పాసై 51.65 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 190 మందికి 154 మంది ఉత్తీర్ణత సాధించగా, 81 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 156 మందికిగానూ 131 మంది పాసవగా, 83.89 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 102 మంది విద్యార్థులు 400లకు పైగా మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 98 మంది 900లకు పైగా మార్కులు సాధించి బేష్ అనిపించుకున్నారు.

ప్రథమ సంవత్సరానికి సంబంధించి..

ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీలో ఆయేషా 469, కళ్యాణి 462 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అలాగే ఎంపీసీలో లహరి 459, ఇందు 456 మార్కులను సాధించి ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచారు. బైపీసీలో ఇషరాత్‌ఖాన్‌కు 427 మార్కులతో ప్రథమ, హెచ్ఈసీలో నవ్యశ్రీ 459 సాధించి ప్రథమ, సీఈసీలో ఆయేషా 469, కళ్యాణి 462 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఒకేషనల్‌కు సంబంధించి సీఎస్ఈలో కులసుమ్ 483, తపస్సుమ్ 479 మార్కులు, ఎంఎల్‌టీ విభాగంలో శ్రావణి 468, వనజ 467 మార్కులు, సెరికల్చర్ విభాగంలో శ్రీలక్ష్మి శ్రావణి 471, గౌసియాభాను 470 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

ద్వితీయ సంవత్సరానికి సంబంధించి..

ఇంటర్ దిత్వీయ సంవత్సరం బైపీసీలో తహరా పర్వీన్ 975, ఫాతిమా 951 మార్కులు, ఎంపీసీలో లహరి 966, తస్వీరా తబస్సుమ్ 960 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. సీఈసీలో దుర్గాదేవి 959మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఒకేషనల్‌కు సంబంధించి సెరికల్చర్‌లో నందిని 954, సీజీఏలో షేక్ మహబూబ్‌బీ 950 మార్కులు, సీఎస్‌సీలో సుల్తానా 950 మార్కులు సాధించి ఆయా విభాగాల్లో ప్రథమ స్థానాల్లో నిలిచి భేష్ అనిపించుకున్నారు.



దుర్గాదేవి



తహరా పర్వీన్



వైజయంతి



పవిత్ర



చౌడం హరిసాయి

రాష్ట్ర స్థాయిలో మూడు, నాలుగు ర్యాంకులు..


కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన దుర్గాదేవి 969 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించారు. తాహరా పర్వీన్ బైపీసీ విభాగంలో 975 మార్కులు సాధించి రాష్ట్రంలో నాలుగో ర్యాంకును సాధించినట్లు ప్రధానాచార్యులు సూర్యారావు తెలిపారు. ఇందుకుగానూ ఇరువురినీ కళాశాల ప్రిన్సిపల్ సూర్యారావుతోపాటు అధ్యాపకులు పూలగుచ్ఛంతో అభినందించారు.

నేడు ఆదిత్య హృదయ హోమం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం 9 గంటలకు ఆదిత్య హృదయ హోమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ తన సొంత నిధులతో ఈ హోమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నుంచి మే 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. సోమవారం సంకల్పం, ధ్వజారోహణ, 23న శివపార్వతుల కల్యాణం, 30న రథోత్సవంతో పాటు రోజూ విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.



ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయం

సీఎం జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

చింతకొమ్మదిన్నె : ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యమని సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి తెలిపారు. మండలంలోని బుగ్గలేటిపల్లె, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి, వేయించి కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మన సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు అమలు చేయడానికి సిద్ధపడుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో టీడీ పీ చేస్తున్న కుయుక్తులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు మునయ్య, నారేనాగరాజు, ప్రసాద్‌రెడ్డి, సర్పంచులు నాగముని, వర్దిరెడ్డి సురేంద్రరెడ్డి, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి రమణారెడ్డి, నాయకులు గుత్తిరెడ్డి లక్ష్మీరెడ్డి, నీలకంఠరెడ్డి, గుడా రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : మండలంలోని నల్లింగాయపల్లె, అగస్తలింగాయపల్లె, జె.కొత్తపల్లెలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో జగనన్న పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరించారు. మీ ప్రాంత అభివృద్ధి, మీ కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించి సంక్షేమ ప్రదాతగా నిలిచిన జగనన్నను మరో సారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారీతో గెలిపించాలన్నారు. అనంతరం పలు కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయరెడ్డి, రామలక్ష్మీరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డి, కొండారెడ్డి, సాదిక్, నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వల్లూరు : మండలంలోని అంబవరం, నల్లపురెడ్డిపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు. జగనన్న మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు ఇంటి వద్దే అందుతాయని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబుల్‌రెడ్డి, పార్టీ నేతలు మల్లికార్జునరెడ్డి, పాలెంపల్లె విశ్వనాథరెడ్డి, ఎస్.ఓబుల్‌రెడ్డి, బసిరెడ్డి విశ్వనాథరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, రాజారెడ్డి, ఆర్.ఓబుల్‌రెడ్డి, అమర్‌నాథరెడ్డి, సుబ్బరాయుడు, బీవీ కృష్ణారెడ్డి, కృష్ణయ్య, జగన్‌మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి : వెల్లటూరు, ఎగువపల్లె, పెండ్లిమర్రి, చీమలపెంట, నందిమండలం గ్రామాలల్లోని ఎస్సీ కాలనిల్లో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ స్టేట్ ప్రధాన కార్యదర్శి కె.శరత్‌బాబు ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



అంబవరంలో ప్రచారంలో పాల్గొన్న పీ రవీంద్రనాథరెడ్డి, అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాజోలు వీరారెడ్డి



చింతకొమ్మదిన్నెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి



కమలాపురం : నల్లింగాయపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి



కమలాపురంలో పార్టీలో చేరిన వారితో డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి